# అన్నం పెట్టే వారికి అండగా ఉండాలి



మంథని రూరల్ : ప్రచారం చేస్తున్న నాయకులు

మంథని రూరల్, అక్టోబర్ 30: ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అన్నం పెట్టె పుట్ట మధుకు ప్రజలు అండగా ఉండి గెలిపించుకోవాలని ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఆకుల కిరణ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి అన్నారు.ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా సేవకే జీవితం అంకితం చేసిన మధన్న కోసం 30రోజుల కష్టపడి పని చేయాలని అన్నారు. ప్రజలకు అన్నం పెట్టడానికి పంటలను ఎలాగైతే రైతులు కాపాడుకుంటున్నారో...మన కోసం ఆలోచన చేసే మధన్న కూడా అదే విధంగా కాపాడుకొని అసెంబ్లీకి పంపాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చువడం జరిగిందన్నారు. అద్భుతమైన బీఆర్ఎస్ మేనిఫేస్టోను సీఎం కేసీఆర్ తయారు చేశాడన్నారు. గుంజపడుగు, మల్లెపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫేస్టోను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అలుగువెల్లి స్వరూప వీరారెడ్డి, ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్,ఎంపీటీసీ ఊదరి లచ్చి లచ్చయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జంగ దేవేందర్‌రెడ్డి, ఆకుల బానయ్య, కండె రమేష్, బోగే తిరుపతి, మోహన్‌రెడ్డి, దేవళ్ల విజయ్, పొట్ల రాజు, లక్ష్మణ్, సదాశివ్, మల్లయ్య, శంకర్, కాసిపేట వెంకటేష్,గద్దల రాజయ్య, కన్నూరి శంకర్, మధునయ్యలతో పాటు పలువురు ఉన్నారు.

### పుట్ట మధు భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

ముత్తారం, అక్టోబర్ 30: మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. మండలంలోని అడవిశ్రీరాంపూర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. మంథని నియో జకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. కారు గుర్తుకు ఓటువేసి పుట్ట మధును అసెంబ్లీ పంపాలని దీనికి ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త కష్టపడాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గట్టు రమేష్, మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్ర శ్రీనివాస్, గామశాఖ అధ్యక్షుడు నిమ్మతి రమేష్, నాయకులు బర్ల చంద్రమౌళి, కలవేన సంతోష్ లు పాల్గోన్నారు.



ముత్తారం : ప్రచారం చేస్తున్న నాయకులు

# కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ గోసపడుతాం



మాట్లాడుతున్న కుమార్ యాదవ్, గౌతం శంకరయ్య

- రైతుబంధు సమతి మండల అధ్యక్షుడు కుమార్ యాదవ్

రామగిరి, అక్టోబర్ 30 : కాంగ్రెస్ పార్టీని చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరూ చీదరించుకునే పరిస్థితి వచ్చిందని రైతుబఃదు సమితి మండల అధ్యక్షుడు మ్యాదరవేన కుమార్ యాదవ్, టీబీజీకేఎస్ ఆర్జీ -3 ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య ఆరోపించారు. సెంటినరీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుస్తున్నడని సర్వేలు చెబుతున్నాయన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ గోసపడుతామన్నారు. ఐదేళ్లకోకసారి ఎన్నికలు రాగానే దుష్ప్రచారంతో చెలరేగి పోతున్నారని ఆరోపించారు. కర్ణాటక నుంచి వచ్చిన డబ్బుల మూటలతో నాయకులను కొంటున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. శ్రీధర్ బాబు పై గంజా యి కేసు నిజమా! కాదా! అని వారు ప్రశ్నించారు. ప్రజలను నిరంతరం మభ్య పెడుతూ బతికే విధానానికి కాంగ్రెస్ నాయకులు అలవాటు పడ్డారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన పాత, కొత్త సంక్షేమ పథాకాలపై ప్రజలకు నమ్మకం ఉందని, ఇదే గెలుపు కు తోడ్పడతాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ని వాడుకొని బయటకు వెళ్లిన నాయకుల భరతం ప్రజలే పడతారని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు దేవ శ్రీనివాస్, అల్లం తిరుపతి, ఉప సర్పంచ్ దామెర శ్రీనివాస్, గాజుల ప్రసాద్, యూత్ మండల అధ్యక్షుడు కొండవేనిసుధాకర్ ఆసం తిరుపతి జాపతి శేఖర్, టీబీజీకేఎస్ నాయకులు వేముల రవిశంకర్ దాసరి మల్లేష్ ఉప్పు వెంకటేశ్వర్లు జోగినపల్లి శ్రీకాంత్ రావు పెద్ది సమ్మయ్య చిప్ప సురేశ్, చిట్యాల యాకూబ్ పాల్గొన్నారు.

## అడ్రియాల గని తనిఖీ

రామగిరి, అక్టోబర్ 30: వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టును భద్రతా బృందం కన్వీనర్ ఏజీఎం డీ.లలిత్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. సేఫ్టీ జీఎం కే.గురువయ్యతో కలిసి కమిటీ బృందం గనిని సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించారు. గని ఆవరణలో హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీపీటీ ప్రెజెంటేషన్ ద్వారా గనిలో ఉత్పత్తి జరుగుతున్న ప్రదేశాలను, ఇతర విషయాలను వివరించారు. భద్రతా పక్షోత్సవాల్లోని విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. భద్రత అవగాహన కోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీనివాస రావు, రామకృష్ణ, సదానందం, అబ్దుల్ నబీ, అమర్ నాథ్, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, సురేశ్, పృథ్వీ, గని అధికారులు సీతారామం, నాగేశ్వరరావు, రఘురాం, జనార్ధన్, తిరుపతి తదితరులున్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులో విద్యుత్ నిలిపివేత

జ్యోతినగర్, అక్టోబర్30: ఎన్టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 800మెగావాట్ల 1వ యూనిట్‌లో ఏర్పడిన సాంకేతిక కారాణాలతో సోమవారం యూనిట్‌లో అధికారులు విద్యుదుత్పత్తిని నిలిపివేశారు. నూతనంగా గత నెల సెప్టెంబర్ 28న యూనిట్ ఉత్పత్తి దశలోకి రాగా దాదాపు నెల రోజుల పాటు యూనిట్‌లో పూర్తిస్థాయి విద్యుదుత్పత్తి జరిగినప్పటికి యూనిట్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్య బయిలర్‌లో ట్యూబ్ లికేజీగా గుర్తించిన అధికారులు వెంటనే విద్యుదుత్పత్తిని నిలిపివేసి యుద్ధప్రతిపాదికను మరమ్మత్తు పనులు చేపట్టారు. రెండు, మూడు రోజుల్లో యూనిట్ ఉత్పత్తి దశలోకి రానుంది.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

# మహిళలతో మున్సిపల్ చైర్ పర్సన్ సమావేశం

ముత్తారం, అక్టోబర్ 30 : మండలంలోని ఓడేడ్‌లో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప ఆధ్వర్యంలో మంథ ని మున్సిపల్ చైర్‌పర్సన్ మహిళలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ పాల్గొని మాట్లాడుతు మంథనిలో గతంలో ఎన్న డు లేని విధంగా ఒక్కసారి ఎమ్మెల్యేగా పని చేసిన మధుకర్ సాధ్యమైందని అన్నారు. తన తల్లి పుట్ట లింగమ్మ చారిట్రబుల్ ట్రస్టుతో 250 మందికి వివాహాలు, ఇంటర్ విధ్యార్థులకు మధ్యాహ్నం భోజన వసతి, ఫ్రీ అంబులెన్స్ సౌకర్యం కల్పించారని అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో మహిళలకు ఎంతో తోడ్పాటు అవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేవేసి ఎమ్మెల్యేగా పుట్ట మధుకర్‌కు అవకాశం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి. సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మంథని జడ్పీటీసి తగరం సుమలత, వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, మహిళ అధ్యక్షురాలు అల్లాడి మమత, ఎఎంసి డైరెక్టర్ పప్పు చంద్రమౌళి, నాయకులు శేరు స్వామి, ఎర్రబెల్లి పాపారావు, దాసరి పవన్ పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ నాయకులతో ఆర్‌వో ప్రత్యేక సమావేశం

మంథని, అక్టోబర్ 30: రాజకీయ పార్టీల నాయకులతో ఆర్‌వో హనుమానాయక్ సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నవంబర్ 3 నుంచి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా నామినేషన్ వేసే విధానం, నామినేషన్ వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, తహసీల్దార్ రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

**తనిఖీల్లో పట్టుకున్న నగదు అందజేత..**

2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీల్లో పట్టుబడ్డ రూ. 35,12,960 నగదును తిరిగి సంబంధిత వ్యక్తులకు అప్పగించినట్లు ఆర్‌వో హనుమానాయక్ తెలిపారు. ఆయా చెక్ పోస్టుల వద్ద నిర్వహించిన తనిఖీల్లో 24మంది నుంచి నగదు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు వివరించారు. వీటిలో సరైన ఆధారాలు చూపిన 17 మందికి రూ. 35,12,960నగదు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన 7 కేసులకు సంబంధించిన రూ. 7,73,600నగదు లాకర్‌లో ఉంచడం జరిగిందన్నారు. డీజే బాక్స్‌లు, 2 స్పీకర్లు, 5 ఆంప్లిఫ్లైయిర్స్ పట్టుకున్నట్లు వివరించారు. ఇందులో 2 కేసులకు సంబంధించిన పత్రాలు చూపించడంతో బాధితులకు వస్తువులను అందజేశామన్నారు.

# అవినీతి రహిత సమాజానికి కృషి చేయాలి

రామగిరి, అక్టోబర్ 30: అవినీతి రహిత నవ భారత నిర్మాణానికి సింగరేణి ఉద్యోగులు అంకిత భావంతో కృషి చేయాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు, ఏపీఏ జీఎం కే.వెంకటేశ్వర్లు సూచించారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా ఉద్యోగులతో సమగ్రతా ప్రతిజ్ఞ చేయించారు. అవినీతి నిర్మూలనపై సంస్థ ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించి ఉద్యోగులకు పంపిణీ చేశారు. పర్చేజ్ డీజీఎం సుధాకర్, సివిల్ డీజీఎం పద్మరాజు, నాగేశ్వరరావు, పీఎం రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# సింగరేణి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండాచూడాలి



ఆర్జీ-3లో పర్యటిస్తున్న సీఎస్‌వో

రామగిరి, అక్టోబర్ 30 : చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సీహెచ్ శశిధర్ రాజు సోమవారం ఆర్జీ - 3 లో పర్యటించారు. ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు తో కలిసి ఓసీపీ - 2 లోని లద్నాపూర్ చెక్ పోస్టు డీజిల్ బంక్‌ను సందర్శించారు. అనంతరం వ్యూ పాయింట్ నుంచి ఓసీపీ క్వారీని పరిశీలించారు. అనంతరం ఎల్- 6 కెనాల్ డైవర్షన్ పనులను, మైన్ భవిష్యత్తును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓసీపీ -1 లోని మెయిన్ చెక్ పోస్టు లో రికార్డులు పరిశీలించారు. సీఎస్‌వో మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు,భద్రతా పరంగా సంస్థ యొక్క ఆస్తులను కాపాడాలని, అన్యాక్రాంతం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారాయణ,పుట్టపాక రాజయ్య జూనియర్ ఇన్‌స్పెక్టర్ తోట రాజేశం తదితరులు ఉన్నారు.